క్లుప్తంగా

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



సభ ఏర్పాటు పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, జిల్లా అధికారులు

తుర్కపల్లి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 6వ తేదీన ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లిలో పర్యటించనున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. సోమవారం కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు, వీరారెడ్డి, భాస్కర్‌రావులతో కలిసి సభాస్థలి, పార్కింగ్, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, డీపీఓ సునంద, రవాణా శాఖ అధికారి సాయికృష్ణ, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఇరిగేషన్ డీఈ శైలేందర్, డీఎంహెచ్‌ఓ మనోహర్ పాల్గొన్నారు.

మల్లేశంకు సన్మానం



మల్లేశంను సన్మానిస్తున్న నాయకులు

ఆలేరు: మల్లేశం సినిమాకు గద్దర్ అవార్డు వరించిన నేపథ్యంలో సోమవారం ఆలేరు పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చింతకింది మల్లేశంను సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, బేతి రాములు, బింగి నర్సింహులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం

మోత్కూరు : మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు దీటి సందీప్ రూ.1,00,116 విరాళంగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

ఆలయ వార్షికోత్సవ నిర్వహణకు విరాళం

రామన్నపేట: మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం వార్షికోత్సవ నిర్వహణ నిధికి రామన్నపేటకు చెందిన బూరుగు లింగయ్య-లక్ష్మమ్మల కుమారులు దశరథ, వెంకటేశం సోమవారం రూ.20వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, గోదాసు సుగ్రీవులు, కామిశెట్టి రాధాకిషన్ పాల్గొన్నారు.

మా ఇంటి స్థలంలో బస్టాండ్ నిర్మించొద్దు

భువనగిరిటౌన్ : గుండాల మండలం మసాన్‌పల్లి గ్రామంలో గల మా ఇంటి స్థలంలో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బొంత కిష్టయ్య సోమవారం కలెక్టరేట్‌లోని ఇన్‌వార్డులో వినతిపత్రం అందజేశారు. కావాలనే కొంత మంది అధికారులను తప్పుదోవ పట్టించి స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

వ్యవసాయ బావిలో పడిన కొండ గొర్రె



కొండ గొర్రెను చూపుతున్న అటవీ శాఖ అధికారులు

తుర్కపల్లి: తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్టిమర్రి తండా వద్ద వ్యవసాయ బావిలో సోమవారం కొండ గొర్రె పడిపోయింది. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహకారంతో దానిని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం పశువైద్యశాలకు తరలించి వైద్య పరీక్షల తర్వాత అటవీ ప్రాంతంలో వదిలేశారు.

ఇళ్ల మంజూరులో అవకతవకలు



నిరసన తెలుపుతున్న దత్తప్పగూడెం వాసులు

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని, అర్హులైన దళితులకు మంజూరు కాలేదని ఆరోపిస్తూ మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన జక్క యాదయ్య, తొంట నరేందర్, తొంట సుజాత, చింత లక్ష్మమ్మ, జక్క మంజుల, సుజాత పాల్గొన్నారు.

వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



భువనగిరి : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు సునీత, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భిక్షమయ్యగౌడ్



యాదగిరిగుట్ట: యాదగిరి కొండపై జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర గీతం ఆలపిస్తున్న ఈఓ వెంకట్రావ్, అధికారులు



భువనగిరి : డీసీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డీసీపీ అక్షాంశ్ యాదవ్



భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ కమిషనర్



రామన్నపేట: వెల్లంకి గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ అధ్యక్షుడు



రామన్నపేట: కోర్టు ఆవరణలో జాతీయజెండాకు వందనం చేస్తున్న జడ్జి సబిత



చౌటుప్పల్ : జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి



ఆలేరు: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని కోర్టులో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తి మహతీవైష్ణవి



భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలింగం



భువనగిరిటౌన్ : జిల్లా గ్రంథాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ



మోత్కూరు : వ్యవసాయ మార్కెట్ ఎదుట..



భువనగిరిటౌన్ : జిల్లా కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా



యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు



బీబీనగర్‌లో ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



ఆత్మకూరు(ఎం): జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ లావణ్య



భువనగిరిటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: ప్రజా పాలనలో ప్రతి గడపకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందజేస్తున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన చెత్త సేకరణ ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లేశం, నాయకులు తదితరులున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

మోత్కూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలని కోరుతూ సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ కమిటీ అధ్యక్షుడు కొక్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మోత్కూరు తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో పాశికంటి లక్ష్మీనర్సయ్య, పోచం కన్నయ్య, పోచం సోమయ్య, మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతి, జెల్ది రాములు, కూరపాటి రాములు, పసునూరి యాదయ్య, పెండెం శ్రీనివాస్, రేగోటి శ్రీనివాస్, జిల్లా రవీందర్, మసరం కిష్టయ్య పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీకి నివాళి

భూదాన్‌పోచంపల్లి: ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ ప్రతినిధులు సీత శ్రీరాములు, భారత వాసుదేవ్ కోరారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వారు నివాళులర్పించారు. చేనేత నాయకులు, ఎస్టీ, ఎస్సీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో కృష్ణ, భిక్షపతి, రమేశ్, శ్రీనివాస్, పాండు, సీత సత్యనారాయణ, భారత భూషణ్ పాల్గొన్నారు.

పూరిగుడిసె దగ్ధం

ఆత్మకూరు(ఎం): మండలంలోని సింగారంలో సోమవారం పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. సింగారం గ్రామానికి చెందిన మందుల వెంకటయ్య దంపతులు కూలీ పనులకు వెళ్లారు. పూరి గుడిసె నుంచి మంటలు వస్తుండగా ఇరుగు పొరుగు వారు గమనించి వెంకటయ్యకు సమాచారమిచ్చారు. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడటంతో గుడిసె పూర్తిగా దగ్ధమైంది. రూ.38,000 నగదుతోపాటు, రూ..60వేల విలువ గల బైక్ కాలిపోయినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

క్రీడల్లోనూ రాణించాలి

వలిగొండ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ్య అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవికాల శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు.

నేటి నుంచి నాణ్యమైన విత్తనాల పంపిణీ

- లాంఛనంగా ప్రారంభించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్, కలెక్టర్

భువనగిరిటౌన్ : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా మంగళవారం నుంచి గ్రామాల్లో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సోమవారం లాంఛనంగా కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ దామోదర్ రాజు, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్, వ్యవసాయ సహ సంచాలకులు వెంకటేశ్వరరావు, నీలిమ, మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూరులో ఇందిరమ్మ ఇంటి పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : ప్రజా పాలనలో నేడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన పట్టాలు అందజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ బాలాజి, కమిషనర్ సతీష్‌కుమార్, ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

అడ్డగూడూరు: నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం అడ్డగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ గ్రామాలకు చెందిన 163మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న సీఎం

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి తదితరులు

భూదాన్‌పోచంపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ సింధూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. భువనగిరిలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి నేతాజీ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనమంతా కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ మాయ దశరథ, కోకన్వీనర్ ఏలే చంద్రశేఖర్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, కిసాన్ మోర్చ రాష్ట్ర అధికారప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహేశ్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రాజు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

వలిగొండ : ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వలిగొండ మండలంలోని పులిగిల్ల విద్యార్థి కోడిదల అంజన్ కుమార్, ఆరూర్‌కు చెందిన బండారు అఖిల్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరికి సోమవారం రాష్ట్ర అవతరణ వేడుకల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు సైకిళ్లు పంపిణీ చేశారు.

సంస్థాన్ నారాయణపురం: పదో తరగతి ఫలితాల్లో సంస్థాన్‌నారాయణపురంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన జునైరా మహావిష్ మండల టాపర్‌గా నిలిచింది. ఈమేరకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సైకిల్‌ను బహుమతిగా అందజేశారు.

మోత్కూరు : మోత్కూరుకు చెందిన దేవినేని అర్చన, కాటం శివాని, ఎడ్ల అక్షయశ్రీ, పాటిమట్లకు చెందిన కొమ్ము శ్రీనివాస్, బుజిలాపురానికి చెందిన మందర శివాని, దాచారం గ్రామానికి చెందిన దేవిప్రియ, మోత్కూరుకు చెందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల పోతరాజు శ్యామ్‌ప్రసాద్‌లకు సైకిళ్లు అందజేసినట్లు మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు.

ఎంపీడీఓగా వెంకటేశ్వర్లుకు అదనపు బాధ్యతలు

తుర్కపల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఎంపీడీఓగా సోమవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి ఉద్యోగ విరమణ చేయగా జిల్లా ప్రజా పరిషత్ అధికారి ఉత్తర్వుల మేరకు తాత్కాలిక ఎంపీడీఓగా వెంకటేశ్వర్లును నియమించారు.

పుస్తకాలు మరింత చైతన్యాన్ని ఇస్తాయి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



ఔషధ గిడ్డంగి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : పుస్తకాలు మరింత చైతన్యాన్ని అందిస్తాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలను పరిశీలించారు. సెంటర్ నిర్వాహకులు సురుపంగ శివలింగం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సలావుద్దీన్, మంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

భువనగిరి పట్టణం రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో 264 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ అంజిరెడ్డి ఉన్నారు.

విత్తనాల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూనివర్సిటీ రకం అయిన నాణ్యమైన విత్తనాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం చేశారు. రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తదితరులు ఉన్నారు.

ఔషధ గిడ్డంగి భవన నిర్మాణానికి శంకుస్థాపన

భువనగిరి: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం కేంద్రీయ ఔషధ గిడ్డంగి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం పూర్తయితే జిల్లాలోనే మందులను నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖబాబురావు, మాజీ ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి

బీబీనగర్: సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలంలో 93మంది కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఆయన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, నాయకులు శ్యామ్‌గౌడ్, పింగళ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



యాదగిరిగుట్టలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులు, సిబ్బంది

యాదగిరిగుట్ట: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక మున్సిపాలిటిలో వంద రోజుల పారిశుద్ధ్యం యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది యాదగిరిగుట్ట పట్టణంలో ర్యాలీ నిర్వహించి, వైకుంఠద్వారం వద్ద ప్రతిజ్ఞ చేశారు.

భువనగిరిటౌన్ : వంద రోజుల ప్రణాళికను సోమవారం భువనగిరి మున్సిపాలిటీలో ప్రారంభించారు. మొదటి రోజు మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో వార్డు నోడల్ అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు చేశారు. సమావేశం అనంతరం మానవహారం నిర్వహించి వందరోజుల ప్రణాళిక విజయానికి ప్రతిజ్ఞ చేయించారు.

యాక్షన్ ప్లాన్ ద్వారా సమస్యలకు పరిష్కారం

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టిన 100రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈనెల 10వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక అమలు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం నుంచి నేతాజీ విగ్రహం వరకు మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు ఆదిత్య, రవికుమార్, ఖయ్యూమ్ పాల్గొన్నారు.